





# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025


# డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ





- ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారు
- ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం
- డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- మంత్రి నారా లోకేష్ వలనే ఇంత వేగంగా ప్రక్రియ జరిగిందన్న దగ్గుపాటి

అనంతపురం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )

అనంతపురం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైసీపీ నాయకులు మెగా డీఎస్సీని ఆపలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మెగా డీఎస్సీ కోసం ఎంతోమంది నిరుద్యోగులు వేచి చూస్తున్నారని.. వారి కల ఇప్పటికి సహకారమైందన్నారు. ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. నూటాయాభై రోజుల్లో నూటాయాభై కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో రెండు లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారాలోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని.. నవంబర్లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు

## అనంతపురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు



ధర్మవరం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )

అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర నేతృత్వంలో మరియు పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రిలో వేడుకల్లో భాగంగా 4వ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో ఈరోజు ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ మదమంచి స్వరూప, పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు నిర్వహిస్తున్న ఉత్సవాల నిర్వహించడం శుభ పరిణామమని అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని ఆయన తెలుపుతూ పాలకవర్గం మరియు సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని బ్యాంకు కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా సంస్కృతిని ఆధ్యాత్మికలని పరిరక్షణలో భాగంగా ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందినీయ-ంమని ఆమె కొనియాడారు. మరి ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా బంగారు కొనుగోలు కోసం మహాలక్ష్మి పథకం ద్వారా బంగారు కొనుగోలు చేయడానికి బ్యాంక్ అందిస్తున్న సేవలపై ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగింది. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కళా లహరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ హరి ప్రసాద్ శిష్య బృందం అద్భుతంగా నృత్యాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్ వడ్డేమని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా చింతా భాస్కర్ రొల్ల భాస్కర్ అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం నానా అవస్థలు పడుతున్న రైతులు

- ఖరీఫ్ లో ముందస్తు ఎరువుల ఇండెంట్లు ఉత్తుత్తవేనా
- మండల వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమే యూరియా శాపం
- ఫలితంగా ఆర్ ఎస్.కె లో రైతులకు ఎరువులు కష్టాలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )

ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో శుక్రవారం రోజున యూరియా కోసం రైతు సేవ కేంద్రం వద్ద క్యూ లైన్లు లో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ

మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం వచ్చాకే రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయని ఖరీఫ్ సీజన్లో సకాలంలో రైతులకు యూరియాని పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం అగ్రికల్చర్ అధికారులు ఏమి చేస్తున్నారని ఎన్ రామకృష్ణ ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా కొరత లేకుండా చేస్తామని చెప్పి ఒక పాస్ బుక్ కు ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తామంటూ మెలిక పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ యూరియా కొరత రాలేదని ఇప్పుడే యూరియా కొరత చూస్తున్నామని సాధారణంగా ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు కావాలంటే ముందుగా అగ్రికల్చర్ అధికారులు మండల వ్యాప్తంగా ఇండెంట్లను సిద్ధం చేసుకోకపోవడం వల్లే యూరియా కష్టాల మొదలయ్యాయని మండలానికి ఎంత యూరియా అవసరమవుతుంది అనే వాటిపై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన లేకుండా రైతులకు ఇప్పటికిప్పుడు యూరియా కష్టాలను సృష్టిస్తున్నారని సిపిఐ నీళ్లపాల రామకృష్ణ అన్నారు. అగ్రికల్చర్ అధికారుల మాత్రం హడావుడి చేస్తూ రైతులను క్యూ లైన్ లలో నిలబెట్టి అరకొర యూరియాతో రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని అన్నారు. ఒక పాసుబుక్ కు ఒక యూరియా బస్తా ఇస్తామని చెప్పి మెలిక పెట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటుగా లేదా అని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నీలపాల రామకృష్ణ ప్రశ్నించారు..రైతు సేవ కేంద్రాల వద్ద ఎర-ువులు కొరత లేకుండా చూడాల్సిన అగ్రికల్చర్ అధికారులు మాత్రం పట్టించుకోని పరిస్థితి లేకుండా పోయిందని రైతులు వాపోయారు. ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో చెరువు ఆయుకట్టు కింద ఎక్కువ విస్తీర్ణంలో రైతులందరూ వరి నాట్లు వేసి పంటలో సాగు చేస్తున్న పరిస్థితులు మండల వ్యవసాయ అధికారులకు కనిపించలేదా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా అగ్రికల్చర్ అధికారులు రైతులు యూరియా కొరత లేకుండా మండల వ్యాప్తంగా ఎరువులు ఇండెంట్లను సిద్ధం చేసుకుని రైతులకు యూరియా కొరత లేకుండా ఎలాంటి మెలకపెట్టకుండా సజావుగా పంపిణీ చేయాలని సిపిఐ నీళ్లపాల రామకృష్ణ అన్నారు

## పిన్నదరిలో ఉచిత మెగా వైద్య శిబిరం



ధర్మవరం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )

ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్ ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో, స్వస్థ్ నారీ %–% సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముందుగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రజలకు లభించే ఆరోగ్య సేవలను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ – ఆరోగ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అందుకే మన మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాది. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా సాధారణ ప్రజలు ఆర్థిక భారం లేకుండా నిపుణుల చికిత్స పొందుతున్నారు. ఇదే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. అదే సందర్భంలో ఆయన మరో ముఖ్య విషయాన్ని ప్రస్తావిస్తూ – %ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ఎవరికి మినహాయింపు లేకుండా అందాలని మేము కృషి చేస్తున్నాం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు చేరాలి. గ్రామ స్థాయిలో ఈ కార్డులను అందజేస్తూ ప్రజల సౌలభ్యాన్ని పెంచడం మా బాధ్యత అని తెలిపారు. కార్యక్రమం అనంతరం హరీష్ బాబు స్వయంగా గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, ప్రజలతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య శిబిరంలో క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. వంటి విభాగాలలో ప్రముఖ నిపుణ వైద్యులు సేవలందించారు. అలాగే ఇసి జి ., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. పరీక్షలు ఉచితంగా నిర్వహించబడ్డాయి. చికిత్స అవసరమయ్యే వారికి డా.ఎన్.టి.ఆర్. వైద్యసేవ %ఉ% ఆయుష్మాన్ భారత్ – పిఎం జె ఎ వై పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పించబడుతుందని హరీష్ బాబు స్పష్టం చేశారు

## నెరిమెట్లలో స్వస్థ నారి -సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం



ఉరవకొండ, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ)

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నెరిమెట్ల ఉపకేంద్రము నందు గురువారం రోజున వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంతున్నదని మహిళల ఆరోగ్యం పైనే కుటుంబ మరియు సమాజ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని అందుకే ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం పెద్ద పీట వేసిందని ఈలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తిప్పారెడ్డి గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందించ దగినదని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు

120 మంది మహిళలు శిబిరంలో వైద్య సేవలను పొందారు . సిహెచ్ఓ నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వారికి ఈ కార్యక్రమం లో అందుతున్న సేవలు వివరించారు. పోషకాహార ఆవశ్యకత గురించి రక్తహీనత నివారణ గురించి క్యాన్సర్ పరీక్షల ఆవశ్యకత గురించి వివరించారు. పోస్టర్లు బ్యానర్లు ప్రదరించి కరపత్రాలు పంచి అవగాహన కలిగించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహార ప్రదర్శన ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలోగ్రామ నాయకులు బోయశివ, భీమప్ప , గురుస్వామి, జగన్నాథ్, సూపర్వైజర్ లు శేఖర్,స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, సిహెచ్ఓ, ఎం ఎల్ హెచ్ పి లు భవాని, హిమబిందు, రూప, భారతి, నాగసురేఖ, హెప్సిబా, ఏఎన్ఎం లు సలీమా, బాను, భాగ్యలక్ష్మి , ఇందిరమ్మ, భవ్య , ఆశా, కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు




AP 4PG 26 09 2025 FRIDAY qxp_Layout 1 26-09-2025 05:58 AM Page 2



## అనంత ఆణిముత్యం




శింగనమల, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
అనంతపురం నగరంలోని పాతవు రు చెందిన చిన్నారి ఎక్కలురు అమీనా తాజ్ అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉంటున్న స్కేటింగ్ అకాడమీ లో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ క్రీడా పోటీలలో ఈ పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు,వెండి మెడల్స్ ను సాధించింది. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల లోపు ఉన్న కేటగిరీలో భాగంగా రింగ్ వన్ రింగ్ టు,విభాగాల్లో, వరుసుగా రెండు వెండి, బంగారు పథకాలను, సాధించింది, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వరుసగా పథకాలతో ముందుకు దూసుకెళ్తోంది. జిల్లా నుంచి రాష్ట్ర జోనల్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో వరుసగా విజయాలను సాధించింది. చిన్నారిని అత్యుత్తమంగా తీర్చిదిద్ది దిన కోచ్ నాగేంద్ర అందిస్తున్న ప్రత్యేక శిక్షణ చిన్నారి మెడల్స్ సాధించడంలో ప్రత్యేకంగా గుర్తింపును అందిస్తోంది. అమీనా తాజ్ ప్రస్తుతం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యంతో పాటు తల్లితండ్రులు చిన్నారిని అభినందించారు. చిన్నారి మరిన్ని మెడల్స్ సాధించాలని పిలుపునిచ్చారు

## వాహన మిత్ర గురించి క్లారిటీ ఇచ్చిన ఎంపీడీవో




శింగనమల, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
శింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ పెన్షన్ల వాహన మిత్ర ల గురించి ఓ ప్రకటనలో క్లారిటీ ఇచ్చారు ఈ సందర్భంగా సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ మాట్లాడుతూ
పెన్షన్లు ఎట్టి పరిస్థితుల్లో ఎవరివి తొలగించమని కొంతమంది పుకార్లు పుట్టిస్తున్నారని అలాంటి మాటలు పెన్షన్ దారులు ఎవరు నమ్మకూడదు అని తెలిపారు అనంతరం ప్రతినెల లానే పెన్షన్లు పంపిణీ చేసేముందు 30 తారీఖు సెలవు దినం కావడంతో 29వ తారీకునే పెన్షన్ మంజూరు చేసా-మని ఆయన తెలిపారు
అలానే వాహన మిత్ర ఆటో డ్రైవర్లు కు దరఖాస్తు చేసిన వారు దాదాపుగా 277 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు
వాహన మిత్ర దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుడికి దసరా పండగ సందర్భంగా 15వేల రూపాయలు అకౌంట్ లో లేకే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు

## ఎంఎస్పీ ,ఎమ్మార్పీఎస్ ,ఎంఇఎఫ్, సమీక్ష సమావేశం



శింగనమల, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, అనంతపురం ఇన్చార్జి చిన్న సుబ్బారావు ఆదేశాల మేరకు 23 సెప్టెంబర్ 2025 తేదీన సమీక్ష సమావేశం జరగడం జరిగింది. సమావేశాలకు ముఖ్య కారణము అక్టోబర్ 13వ తారీకు 2025 అనంతపురం జిల్లాకు వస్తున్నారు. జిల్లా నుంచిఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్ ,ఎంఇఎఫ్,అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది.
25 సెప్టెంబర్ సింగనమల మండలం చెందినటువంటి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు సింగనమలలోని రామ్ స్వామి గుడిలో సమీక్ష సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలోని అక్టోబర్ 13వ తారీఖున శ్రీ మందకృష్ణ మాదిగ అన్న వస్తున్న సందర్భంగా ఈ సమావేశంలో గ్రామాల నుంచి యువత ఎక్కువ మందిని సమావేశానికి తీసుకురావాలని మాట్లాడటం జరిగింది. బైక్ ర్యాలీతో, తప్పెట కళాకారులతో ఈ సమావేశం హాజరు కావాలని మాట్లాడటం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలోని ఎంఎస్పి సింగనమల కన్వీనర్ జలాలపురం ఓబులేసు, కో కన్వీనర్. దండు శివమూర్తి. కళాకారుల అధ్యక్షుడు నాగరాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రామాంజనే యులు ఎమ్మార్పీఎస్. కోశఅధికారి ముంతా పవన్ కుమార్ తదిరులు హాజరు కావడం జరిగింది.

## మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలంతా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు



పుట్టపర్తి, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులందరూ గురువారం పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి మహిళా ఎమ్మెల్యేలు అక్షరాల పాటించించారు. శరన్నవరాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే మహిళా మంత్రులు సవితా ,గుమ్మడి సంధ్యారాణి ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి పరిటాల సునీత బండారు శ్రావణి మిర్యాల శిరీష దేవి, ,గల్లా మాధవి, రెడ్డప్పగారి మాధవి ,భూమా అఖిలప్రియ ,అదితి విజయలక్ష్మి ,నాగ మాధవి ,గౌతు శిరీష, దివ్య ,గౌతు చరిత ,చౌడేశ్వరి ,పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది. ఇలా రోజు మహిళా ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా దుర్గా దేవి నవరాత్రుల సమయంలో ఇష్టమైన దుస్తుల్లో అసెంబ్లీకి హాజరుకావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ మహిళా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పండిట్ దీన్ దయాల్ శర్మ జన్మదిన వేడుకలు

మడకశిర, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ
భారతదేశ భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని కోరుకున్న కోరుకున్న వ్యక్తి దీప్ దయాల్ శర్మ మొదటి వ్యక్తి, 1916లో రాజస్థాన్లోని ఒక గ్రామంలో అమ్మమ్మ గారి ఇంటిలో జన్మించారు. అటల్ బిహారీ వాజ్పేయి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, మదన్మోహన్ మాల్యా, మొదల మొదలైన వారితో కలసి జనసంఘా పించారు, అభివృద్ధి అన్నది దేశంలోని చివరి వ్యక్తి వరకు అందాలనీ అంత్యోదయ పథకాన్ని ప్రారంభించారు , దానినే ఇప్పుడు బిజెపి కూడా అనుసరిస్తోంది, తన వల్ల ఏ వ్యక్తికి ఇబ్బంది కలగకూడదని సిద్ధాంతాన్ని అనుసరించిన వ్యక్తి. కొందరు కుట్ర చేసి ఇతని హతమార్చారు. ఇంతవరకు



దానిని తేల్చలేకపోయారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పురుషోత్తం డాక్టర్ కె ఆర్ వి గుప్తా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాయుడు, బెట్ట రామలింగప్ప,పట్టణ ప్రధాన కార్యదర్శి శివకుమార్, హరిప్రసాద్, అరవింద్ ఇతరులు హాజరయ్యారు .

## ఇప్పేరు లో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్


- గ్రామ పెద్దల అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్
- నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభం
- విన్నర్ ప్రైజ్ 40 వేలు, రన్నర్ ప్రైజ్ 20 వేలు




కూడేరు, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తా ఉన్నారు. క్రికెట్ మ్యాచ్ 26-9-2025 తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. మ్యాచ్కు 12 ఓవర్లు, పవర్ ప్లే తో పాటుగా టీమ్ కి ఊరి లో చెంది 8 మంది ఆటగాళ్లు 3 వేరే ఆటగాళ్లకు మండలానికి 2 పల్లెటూరు టీములకు అయితే ఇతరులు ముగ్గురు, ప్రతి ఆటగాడు వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలెను. అంపైర్లు ఇచ్చిన నిర్ణయమే తుది నిర్ణయం గా ఉంటుంది. ఆడబోయే టీమ్ లు 30 నిమిషాల ముందుగా క్రీడా ప్రాంగణానికి చేరుకోవలెను. లుంగీలు, పంచలు, షర్టులు వేసుకొని ఆడరాదు. బాల్స్ క్రీడా ప్రాంగణం వద్దే దొరుకును. ఒక టీమ్ లో ఆడిన వారు మరొక టీమ్ లో ఆడకూడదు. ఈ క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన విజేతలకు విన్నర్ ప్రైజ్ 40,000 వేల రూపాయలు, రన్నర్ ప్రైజ్ 20వేల రూపాయలు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందించబడుతుంది. మరిన్ని వివరాలకు ఎర్రిస్వామి సెల్ నంబర్ 91774 32908, దేవా 900071 5768, ఆవుల నరేష్ 9491 990145, రఘు 91541 88112 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించండి

## 8 స్టార్స్ రేటింగ్ తో రాష్ట్రంలో మొదటి స్థానంలో తాడిపత్రి మున్సిపాలిటి

తాడిపత్రి, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
తాడిపత్రి పురపాలక సంఘం మునిసిపల్ పరిపాలనలో బాగం గా ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ వారు మునిసిపాలిటి లకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుంది. శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ మొదలగు అన్ని విభాగాలలో ఇక్కడ తెలిపిన పనులలో అనగా, శానిటేషన్ విభాగం నకు సంబంధించి డోర్ టు డోర్ కలెక్షన్ మరియు సెగ్రిగేషణ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లెగసి వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు రెవెన్యూ విభాగం నకు సంబంధించి ఆస్తి పన్ను మరియు కొళాయి పన్ను మొత్తము లను కలెక్ట్ చేయడం, ఇంజినీరింగ్ విభాగము నకు సంబంధించి ఫంక్షనల్ హౌస్ హోల్డ్ టాప్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ , వీధి దీపాల నిర్వహణ, రహదారులు నిర్వహణ మరియు వాటర్ సప్లై మొదలగు అన్ని సబ్జెక్ట్ లకు సంబందిచి మార్కుల ప్రకారం గా కేటాయించి మునిసిపాలిటి లకు ర్యాంకింగ్ ఇవ్వడం



STATE LEVEL ULB STAR RATINGS ON VARIOUS PARAMETERS AS ON 25-09-205 @ 12.37 PM

| S.No | ULB Name | Rating | Total Score | Water Supply Score | Water Supply % | D2D Garbage Score | D2D Garbage % | Waste Processing Score | Waste Processing % | Legacy Waste Score | Legacy Waste % | Liquid Waste Score | Liquid Waste % | Storm Water Score | Storm Water % | Pucca Roads Score | Pucca Roads % | Street Lighting Score | Street Lighting % | Income Score | Income % | Revenue Score | Revenue % |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Max Score | | 100 | 15 | 100% | 10 | 100% | 5 | 100% | 5 | 100% | 10 | 100% | 5 | 100% | 10 | 100% | 15 | 100% | 10 | 100% | | 100% |
| 1 | TADIPATRI | 8 | 75 | 10 | 61.61 | 9 | 88.31 | 5 | 86.93 | 0 | 0 | 9 | 81.25 | 1 | 23.9 | 10 | 88.92 | 13 | 85.8 | 10 | 97.77 | 8 | 53.04 |
| 2 | TIRUPATI | 8 | 78 | 9 | 56.65 | 6 | 55.14 | 5 | 96.08 | 5 | 100 | 10 | 95.99 | 2 | 45.15 | 10 | 92.7 | 13 | 89.64 | 10 | 99.31 | 8 | 51.45 |
| 3 | VIJAYAWADA | 8 | 74 | 8 | 50.13 | 9 | 94.48 | 5 | 93.12 | 5 | 100 | 10 | 97.15 | 1 | 21.95 | 10 | 92.07 | 8 | 52.14 | 10 | 97.07 | 8 | 50.73 |
| 4 | GUDIVADA | 7 | 63 | 7 | 40.53 | 6 | 58 | 5 | 73.85 | 4 | 73.11 | 0 | 0 | 3 | 57 | 9 | 77.14 | 12 | 78.35 | 10 | 98.93 | 7 | 48.71 |
| 5 | NELLORE | 7 | 65 | 5 | 31.76 | 8 | 78.03 | 4 | 68.22 | 3 | 68.33 | 7 | 66.67 | 1 | 18.59 | 9 | 79.32 | 11 | 76.64 | 10 | 96.61 | 7 | 45.41 |
| 6 | PUNGANUR | 7 | 67 | 10 | 65.78 | 9 | 90.5 | 5 | 74.83 | 5 | 99.97 | 0 | 0 | 0 | 9.71 | 9 | 82.62 | 12 | 82.1 | 10 | 97.17 | 7 | 45.43 |
| 7 | VIJAYANAGARAM | 7 | 61 | 6 | 37.27 | 9 | 94.21 | 4 | 51.43 | 5 | 98.68 | 0 | 0 | 0 | 9.95 | 10 | 88.94 | 10 | 69.3 | 10 | 87.27 | 7 | 46.08 |
| 8 | ADDANKI | 6 | 53 | 7 | 42.17 | 7 | 72.05 | 4 | 55 | 1 | 15.53 | 0 | 0 | 1 | 14.43 | 8 | 69.31 | 5 | 34.28 | 10 | 88.06 | 10 | 63.67 |
| 9 | AMALAPURAM | 6 | 58 | 8 | 47.03 | 9 | 92.4 | 5 | 90.04 | 5 | 98.38 | 0 | 0 | 0 | 7.06 | 10 | 86.34 | 5 | 30.38 | 10 | 98.65 | 6 | 38.28 |
| 10 | ANANTAPUR | 6 | 51 | 9 | 58.26 | 3 | 28.54 | 5 | 78.3 | 3 | 66.73 | 0 | 0 | 0 | 7.77 | 10 | 95.34 | 4 | 24.34 | 10 | 97.34 | 7 | 43.45 |

జరుగుతుంది.
మొత్తం 123 మునిసిపాలిటి లకు గాను తాడిపత్రి మున్సిపాలిటి 8 స్టార్స్ రేటింగ్ తో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండటం జరిగినది. ఇందుకు గాను సహకరించిన తాడిపత్రి పట్టణ ప్రజలకు, శానిటేషన్ సిబ్బంది కి, మునిసిపల్ సిబ్బంది కి, సచివాలయ సిబ్బందికి తాడిపత్రి మునిసిపల్ చైర్ పర్సన్ మరియు మాజీ ఎం.ఎల్.ఎ శ్రీ. జె.సి.ప్రభాకర్ రెడ్డి గారు, మన ఎం.ఎల్.ఎ. శ్రీ. అస్మిత్ రెడ్డి గారు అభినందనలు మరియు పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసియున్నారు.

## ధర్మవరం దుర్గా నగర్ పార్కులో స్వచ్ఛత హీ 2025 కార్యక్రమం


ధర్మవరం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, గురువారం ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పార్కులో స్వచ్ఛత హీ 2025 సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా పాల్గొని చెత్తను సేకరించి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వే-యకుండా సరైన రీతిలో నిర్వహిస్తే అనారోగ్య సమస్యలు తగ్గుతాయి. శుభ్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సమాజానికి చేయాల్సిన ముఖ్యమైన సేవ కూడా అని అన్నారు. హరీష్ బాబు పిలుపు మేరకు స్థానిక



బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్కులో స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొని చెత్త సేకరణ, మొక్కల సంరక్షణ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యం, వ్యాధుల నివారణలో శుభ్రత పాత్ర గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు


## ఎమ్మెల్యే దగ్గుపాటి పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు

అనంతపురం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులుగా చేస్తున్న కుట్రలు ఆగడం లేదు. తాజాగా ఆయన పేరు మీదుగా సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి పోస్టులు పెడుతున్నారు. దీనిని గుర్తించిన ఎమ్మెల్యే దగ్గుపాటి సోషల్ మీడియా టీం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే కార్యక్రమాలు ట్విట్టర్ లో పోస్ట్ చేస్తున్న క్రమంలో ఈ ఫేక్ అకౌంట్లు కనిపించాయి. వెంటనే గుర్తించి సోషల్ మీడియా టీం సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ అకౌంట్ ద్వారా పెట్టిన పోస్టులను ఎమ్మెల్యే పరిశీలించిన తర్వాత అవి తన పోస్టులు కాదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. దీంతో సోషల్ మీడియా టీం సభ్యులు ప్రజలకు, కార్యకర్తలకు ఈ సమాచారాన్ని తెలియజేశా-రు. అనంతరం ఈ విషయంపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒరిజినల్ ట్విట్టర్ అకౌంట్ @ప్రసాద్ దగ్గుపాటి ఏప్రసాద్దఆఫీసియల్ గా ఉందని.. కానీ "దగ్గుపాటి




ప్రసాద్ ఏప్రశాడోఫిష అని ఫేక్ ఐ.డి క్రియేట్ చేసి అందులో సంబంధంలేని విషయాలను పోస్ట్ చేస్తులు చేసినట్టు సీఐకి వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగానే గొడవలు సృష్టించడానికి ఇలా చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఫేక్ అకౌంట్లను తొలగించి వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫేక్ ఐడీ నుంచి వస్తున్న పోస్టులకు ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. వీటిని ఎవరూ నమ్మవద్దని ప్రజలను, టీడీపీ కార్యర్తలను కోరారు. ఇటు పోలీసులు కూడా ఈ నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసిన వారి కోసం దర్యాప్తు చేపట్టారు

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆత్మీయ పలకరింపు.



మడకశిర, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో ఆయనను మడకశిర నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప మర్యాదపూర్వకంగా కలిశారు
తొలుతగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈరలకప్పను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

## కరువు జిల్లాలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఆశాకిరణం



అనంతపురం, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
రాయలసీమ కరువు జిల్లాలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఆశాకిరణంగా నిలుస్తోంది. ఈరోజు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవింద్ గారు గజరంపల్లి గ్రామంలోని వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని సందర్శించి, సంస్థ అధినేత పరిమళ జీవానంద రెడ్డి గారిని కలిసారు.

సాకే గోవింద్ గారు మాట్లాడుతూ:

గుంతకల్ నియోజకవర్గంలో ఎన్నో ఫ్యాక్టరీలు మూతపడడంతో యువత నిరుద్యోగంగా ఇబ్బంది పడుతున్నారు.
అలాంటి సమయంలో వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న జీవానంద రెడ్డి గారు నిజమైన మార్గదర్శకులు.
ప్రస్తుతం 600 మంది మహిళలు, 400 మంది పురుషులు ఆధునిక టెక్నాలజీతో వేలా ది మిషన్లపై పనిచేస్తున్నారు.
ప్రతి నెలా కోట్ల రూపాయల జీతాలు ఉద్యోగులకు అందించడం అభినందనీయమైన విషయం.
గ్రామాల ప్రజలు మరింతగా ముందుకు వచ్చి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.
సాకే గోవింద్ గారు ప్రజలను ఉద్దేశించి,
"ఓ ప్రజల్లారా! మీరు ఉద్యోగాల్లో చేరండి, మీ జీవితాలను మా-ర్చుకోండి. వ్యాలీ గ్రీన్ లాంటి పరిశ్రమలు మన రాయలసీమకు ప్రగతి తేవడానికి కదలి రావాలి. ప్రజల శ్రేయస్సు కోసం నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను" అని పిలుపునిచ్చారు

## దీపం-2 పథకంలో రాయితీ జమ కాని లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




పుట్టపర్తి, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
జిల్లాలో దీపం-2 పథకం క్రింద రాయితీ జమ కాని లబ్ధిదారుల యొక్క సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సి ఎస్ డి టి లను, గ్యాస్ ఏజెన్సీల ను ఆదేశించారు.
గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో దీపం-2 పథకం పై రాయితీ జమ కాని ఫెయిల్యూర్ కేసులపై పౌరసరఫరాల శాఖ డీటీలు, గ్యాస్ ఏజెన్సీ లతో సమన్వయ సమీక్షా సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా దీపం-2 పథకం క్రింద బ్యాంకులలో రాయితీ జమ కాని లబ్ధిదారుల వివరాలను అందజేయాలని ఎల్ డి ఎం కు సూచించారు.
గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా రాయితీ జమ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతివారం సి ఎస్ డి టి లు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.
ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, ఎల్ డి ఎం రమణ కుమార్, సి ఎస్ డి టి లు, గ్యాస్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ సేవించే వారిపై పోలీసులు చర్యలు

పుట్టపర్తి, సెప్టెంబర్ 25 (అనంత ప్రభ )
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు...
పోలీసులు ఈరోజు విజిబుల్ పోలీసింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టారు...
ముఖ్యంగా... రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు
డ్రంకన్ డ్రైవ్, చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు
ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్, నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా మరియు పెట్రోలింగ్ లు ముమ్మరం చేశారు.







# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..



కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..



దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.

# వేసవిలో రాగి జావ తాగితే ఎనర్జీతో పాటు ఆరోగ్యం కూడా



వేసవికాలంలో త్వరగా నీరసించిపోతారు. ఎండలో కాసేపు అలా వెళ్లివచ్చారంటే ఎనర్జీ అంతా కోల్పోయి నీరసంగా మారిపోతారు. అలాగే ఎండాకాలంలో ఏమీ తినాలనిపించదు. ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. అలా అని ఏదీ తినకుండా ఉంటే త్వరగా నీరసించిపోతాం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికావడం, వడదెబ్బ బారిన పడటం ఎక్కువగా జరుగుతుంది. వేసవికాలంలో ఉదయం తీసుకునే ఆహారం రోజంతా హుషారుగా పని చేయడానికి కావాల్సిన శక్తిని అందించేలా ఉండాలి. అందుకే వేసవి కాలంలో రాగి జావ తాగాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తుంటారు. దీని వల్ల తక్షణ శక్తి రావడంతో పాటు, రోగనిరోధక శక్తి మెరుగుపడటం, శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

కాల్షియం సమృద్ధిగా ఉంటుంది: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ స్టడీస్ ప్రకారం, ఇతర మిల్లెట్లు ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పాలు కాకుండా కాల్షియం ఎక్కువగా ఉండేది రాగుల్లోనే. డయాబెటిస్ నియంత్రణలో సహాయపడుతుంది: గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఆకలి తక్కువగా వేస్తుంది. జీర్ణక్రియ వేగాన్ని మెయింటైన్ చేస్తుంది. రక్తంలో చక్కెర పరిధిని నియంత్రణలో ఉంచుంతుంది. రక్తహీనతతో పోరు: రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనత ఉన్న వారు, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న వారికి రాగి జావ ఒక వరం లాంటిది. ఇందులోని ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయం: రాగుల్లో అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. ఇలా బరువు తగ్గడానికి దారితీస్తుంది. చర్మం సంరక్షణ: రాగుల్లో ఉండే మెథియోనిన్, లైసిన్ వంటి కీలక అమైనో ఆమ్లాలు చర్మ కణజాలాన్ని కాపాడతాయి. చర్మం ముడతలు పడకుండా చూస్తాయి. శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది: ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా రాగులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని మెడ్ ఇండియా 2000లో నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. గ్లూటెన్ ఉండదు: గోధుమలతో పోలిస్తే రాగులు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది శరీరంలో మరింత ఆల్కలీన్ మీడియంను సృష్టిస్తుంది.

రాగి జావ తయారీ విధానం: లి రాగి పిండిని ముందుగా కొన్ని నీళ్లలో వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. లి మరో గిన్నె తీసుకుని అందులో నీళ్లు పోసి స్టవ్ పై పెట్టుకోవాలి. లి నీళ్లు మరిగేటప్పుడు ముందుగా నీటిలో ఉండలు లేకుండా కలిపి పెట్టుకున్న రాగి పిండిని ఈ నీటిలో వేసుకోవాలి. లి తగినంత ఉప్పు, తగినంత మజ్జిగ వేసుకోవాలి. లి ఆ మిశ్రమం దగ్గరికి వచ్చేంత వరకు కలుపుతూ ఉండాలి. లి తర్వాత స్టవ్ పై నుండి దించి చల్లార్చుకోవాలి. లి కొత్తిమీర, పుదీనా వేసుకుంటే రాగి జావ సిద్ధమైనట్లే. లి కొద్దిగా కారంగా కావాలనుకుంటే కారం వేసుకుని రాగి జావను తాగొచ్చు.

# వడదెబ్బ తగిలిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ఇదే

అధిక వేడిని శరీరం తట్టుకోలేక వడదెబ్బ బారిన పడుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గి, డీహైడ్రేషన్ బారిన పడడం వల్ల వడదెబ్బ కలుగుతుంది. బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం తనలోని వేడిని నియంత్రించుకోలేక విఫలమవుతుంది. అలాంటి సమయంలోనే వడదెబ్బలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయి. వెంటనే ప్రథమ చికిత్స చేస్తే వారిని ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడుకోవచ్చు.

వడదెబ్బ లక్షణాలు


వడదెబ్బ తగిలిన వెంటనే శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఒక్కోసారి 104డి ఫారెన్ హీట్ దాటుతుంది. అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగంగా లేదా తక్కువగా తీసుకోవడ, రక్తపోటు పెరగడం లేదా తగ్గడం, చెమట పట్టకపోవడం, వికారం, వాంతులు కావడం, స్పృహ కోల్పోవడం వంటివన్నీ జరుగుతాయి. వడదెబ్బ తగిలిన వెంటనే ప్రాథమిక చికిత్సను అందిస్తే వారిని కాపాడుకోవచ్చు.

ప్రథమ చికిత్స ఇలా...

వడదెబ్బ తగిలిన రోగిని చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి. అలా శరీరం అంతా తుడుస్తూ ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీలు వచ్చే వరకు అలా చల్లని నీటితో వస్త్రంతో తుడుస్తూ ఉండాలి. చల్లని పానీయాలను అందించాలి. ఎటువంటి మందులు ఇవ్వకూడదు. గాలి తగిలేచోట ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ వాటర్ లో కాస్త ఉప్పు కలిపి తాగించడం మంచిది. ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటే దాన్ని తాగిస్తే ఎంతో మేలు. ఈ పనులు చేస్తూనే మరోపక్క ఆసుపత్రికి తీసుకెళ్లే ఏర్పాట్లు కూడా చేయాలి. ఎందుకంటే కొంతమందిలో వడదెబ్బ తీవ్రంగా కొడితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎండలు పెరిగిపోతున్న ఈ కాలంలో వడదెబ్బ కొట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. బయట ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు ఎండకు గురవ్వకపోవడమే మంచిది. బయటికి వెళ్లే ముందు చల్లని పానీయాలు తాగి వెళ్లాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. మద్యాన్ని పూర్తిగా మానేయాలి. లేత రంగులో ఉండే వస్త్రాలు ధరించాలి. అవి వదులుగా ఉండేలా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవడం అన్ని విధాలా మంచిది.



ఎండలు పెరుగుతున్నప్పటినుంచి రోజూ మజ్జిగ తాగడం అలవాటు చేసుకోవాలి. వడదెబ్బను తట్టుకునే శక్తిని పానీయాలు అందిస్తాయి. చల్లని పానీయాలు, మజ్జిగ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ పడిపోకుండా ఉంటాయి. వేసవిలో ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవడం మంచిది. దాహాన్ని పెంచేసే మాంసాహారాన్ని, మసాలా నిండిన ఫుడ్‌కు, స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.

# డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.



**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

లుటిన్, జియాక్సంతిన్..


లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

AP 4PG 26 09 2025 FRIDAY qxp_Layout 1 26-09-2025 05:58 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com